నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

అందచందమున్న యారోగ్యమును గాదు
కలిమియున్న మనకు బలిమిగాదు
పుత్తడిగలిగినను సత్తువ గాదండి
సర్వమున్న కలుగు సంతసమున

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

సంచిక : 367 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 02-05-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00





## నేడు మీ ఫోన్‌కు అలర్ట్..

- ఉదయం 11:15 నుంచి 12:15 గంటల మధ్య మొబైల్స్‌కు పరీక్షా సందేశాలు
- జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఈ ట్రయల్ రన్
- ఇది కేవలం పరీక్షేనని, ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారుల సూచన
- విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడమే ఈ వ్యవస్థ లక్ష్యం

న్యూఢిల్లీ

మీ మొబైల్ ఫోన్ ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మోగుతూ, స్క్రీన్‌పై జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ నుండి ఏదైనా సందేశం కనిపిస్తే అస్సలు కంగారు పడకండి. అది ఎటువంటి ప్రమాద హెచ్చరిక కాదు, ప్రభుత్వం చేపట్టిన ఒక కీలకమైన పరీక్ష మాత్రమే. దేశవ్యాప్తంగా విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'సెల్ బ్రాడ్కాస్ట్ అలర్ట్' వ్యవస్థను పరీక్షిస్తోంది. సునామీలు, భూకంపాలు, పిడుగుపాట్లు లేదా గ్యాస్ లీకేజీల వంటి అత్యవసర సమయాల్లో లక్షలాది మంది ప్రజలకు క్షణాల్లో సమాచారాన్ని చేరవేయడం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశ్యం. దీని ద్వారా విపత్తు సంభవించే ముందే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన ఈ 'సెల్ బ్రాడ్కాస్ట్ సిస్టమ్' పనితీరును -మిగతా 2 లో

### జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు

# పరిష్కారం

న్యాయపరమైన
**చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు**

- జర్నలిస్ట్‌ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే అందరికీ స్థలాలు
- ఫ్యూచర్‌సిటీలో ఇవ్వడానికి సిఎం రేవంత్ అంగీకారం
- జర్నలిస్ట్ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, మే.01 (నీలగిరి ఎక్స్ ప్రెస్).
అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్లు హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్లు , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, -మిగతా 2 లో

### ఢిల్లీ క్యాపిటల్స్

## ధమాకా

- హ్యాట్రిక్ ఓటములకు ఢిల్లీ క్యాపిటల్స్ బ్రేక్
- రాజస్థాన్ రాయల్స్‌పై 7 వికెట్ల తేడాతో విజయం
- పాయింట్స్ టేబుల్‌లో ఆరో స్థానానికి చేరిక



న్యూఢిల్లీ మే.01 (నీలగిరి ఎక్స్ ప్రెస్).
ఐపీఎల్ 2026లో హ్యాట్రిక్ ఓటములకు ఢిల్లీ క్యాపిటల్స్ బ్రేక్ వేసింది. శుక్రవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచులో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్.. 225/6 పరుగులు చేసింది. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 19.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో పాయింట్స్ టేబుల్‌లో ఏడో ప్లేసు నుంచి ఆరో స్థానానికి చేరింది. మరోవైపు ఈ మ్యాచులో ఓడినా.. రాజస్థాన్ రాయల్స్ పాయింట్స్ టేబుల్‌లో నాలుగో స్థానాన్ని నిలుపుకుంది. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ ఓ దశలో 12 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో కెప్టెన్ రియాన్ పరాగ్.. -మిగతా 2 లో



### భగ్గుమన్న కమర్షియల్


## సిలిండర్ ధర

- 19 కిలోల సిలిండర్‌పై రూ.993 పెంపు
- హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై తీవ్ర భారం

న్యూఢిల్లీ,
పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇందనం సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. చమురు నౌకలను దిగ్బంధించారు. ఈ క్రమంలో కొరత అనివార్యంగా మారింది. ఈ క్రమంలో ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే 19 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, -మిగతా 2 లో

## తప్పుడు కథనాలు రాయొద్దు

- అషురెడ్డి కేసులో హైకోర్టు ఆదేశాలు



- మీడియాకు, కంటెంట్ క్రియేటర్లకు హైకోర్టు సూచన
- కొన్ని రోజులుగా వివాదంలో చిక్కుకున్న అషురెడ్డి
- నిరాధార వార్తలను ప్రసారం చేయవద్దన్న హైకోర్టు
- అషు ప్రైవసీని గౌరవించాలన్న న్యాయస్థానం

హైదరాబాద్, మే.01 (నీలగిరి ఎక్స్ ప్రెస్).
సినీ నటి అషురెడ్డి చుట్టూ కొద్దిరోజులుగా నెలకొన్న వివాదంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆమెకు పెద్ద ఊరటనిచ్చింది. సోషల్ మీడియా, కొన్ని మీడియా సంస్థల్లో తనపై వస్తున్న -మిగతా 2 లో

## తుమ్మిడిహట్టికి... సీఎం రేవంత్

- ఈ నెల 7న ప్రతిపాదిత బ్యారేజీ నిర్మాణ ప్రాంత పరిశీలన
- 148 నుంచి 150 మీటర్ల ఎత్తులో నిర్మించే ప్రతిపాదన
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో అధికారులు



హైదరాబాద్,
కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భారీ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. జిల్లాలోని కౌటాల మండలం తుమ్మిడిహట్టి వద్ద ప్రతిపాదిత బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 7వ తేదీన పర్యటించనున్నారు. తెలంగాణ సాగునీటి రంగంలో కీలకమైన తుమ్మిడిహట్టి బ్యారేజీని 148 నుంచి 150 మీటర్ల ఎత్తులో నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రానున్నారు. -మిగతా 2 లో

### భారత్‌పై భారీ ఉగ్రదాడికి


# పాక్ కుట్ర!

**అధ్యక్ష పీఠంపై అసిమ్ మునీర్ కన్ను..**

- జమ్మూకాశ్మీర్‌లో భారీ ఉగ్రదాడికి పాకిస్థాన్ సైన్యం కుట్ర పన్నుతున్నట్లు నిఘా వర్గాల సమాచారం
- భారత్ ప్రతీకార దాడి చేసేలా రెచ్చగొట్టి, కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడమే అసలు లక్ష్యం
- పాక్ సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్ తన అధ్యక్ష పదవి ఆకాంక్ష కోసమే ఈ ప్లాన్ చేస్తున్నట్లు విశ్లేషణలు
- స్థానిక యువతతో దాడులు చేయించి, తర్వాత పాక్ ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు రెండంచెల వ్యూహం

న్యూఢిల్లీ మే.01 (నీలగిరి ఎక్స్ ప్రెస్).
భారత గడ్డపై మరో భారీ ఉగ్రదాడికి పాకిస్థాన్ కుట్ర పన్నుతోందని, ఈసారి జమ్మూకశ్మీర్‌ను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించేందుకు సిద్ధమవుతోందని విశ్వసనీయ నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. భారత్‌ను ప్రతీకార దాడులకు పురిగొల్పి, ఆ తర్వాత అమెరికా వంటి దేశాల జోక్యాన్ని కోరడం ద్వారా కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లాలనేది పాక్ పన్నాగంగా కనిపిస్తోంది. ఈ మొత్తం వ్యూహం వెనుక పాక్ సైన్యాధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ వ్యక్తిగత, -మిగతా 2 లో







### ధరలపై తాము

## ముందే చెప్పాం

- ఎన్నికల తరువాత ధరాభారం పెరుగుతుందని
- పెట్రో, డీజిల్ బాదుడుకు సిద్ధంగా ఉండాలి
- గ్యాస్ ధర పెంపుపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,
దేశంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు రూ.993 మేర పెరగడంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. త్వరలో పెట్రోల్, డీజిల్ వంతు వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల తరువాత ధరాభారం పెరుగుతుందని తాను ముందే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ఎలక్షన్ బిల్లు అని వ్యాఖ్యానించారు. ఎక్స్ వేదికగా ఈ మేరకు పోస్టు పెట్టారు. కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర మునుపెన్నడూ చూడని స్థాయిలో ఒక్కసారిగా పెరిగాయని రాహుల్ గాంధీ విమర్శించారు. ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ రూ.1380ల మేర ధర పెరిగిందని అన్నారు. కేవలం మూడు నెలల్లోనే ధర 81 శాతం మేర పెరిగిందని వివరించారు. ఎన్నికల తరువాత ఇలా జరుగుతుందని తాను ముందే చెప్పానని గుర్తు చేశారు. 'టీ స్టాల్స్, ధాబాలు, బేకరీ, స్వీట్ షాపులు.. ఇలా అందరిపైనా భారం పెరిగింది. చివరకు మీ ఆహార ఖర్చులపైనా ప్రభావం పడుతుంది. మొదట ఎల్పీజీ గ్యాస్ వంతు.. ఆ తరువాత పెట్రోల్-డీజిల్ ధరల వంతు వస్తుంది' అని అన్నారు. ఎన్నికలు ముగిశాక దేశంలో పెట్రోల్ -మిగతా 2 లో



### రాష్ట్రంలో కార్మిక

## వ్యతిరేక ప్రభుత్వం

- సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది
- 120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు
- కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్
- బిఆర్ఎస అధికారంలో ఉండగా కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం
- మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే
- మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. సఫాయిల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య -మిగతా 2 లో

## కవిత భయంతో మేల్కొన్న కేసీఆర్

- కబ్జాలను తొలగిస్తున్న హైడ్రాపై అక్కసా
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్




హైదరాబాద్,
కవిత భయం వల్లే కేసీఆర్ బయటకు వస్తున్నారని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవితకు మహేశ్ గౌడ్ థాంక్స్ చెప్పారు. కవిత వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మేల్కొంటున్నారని వ్యాఖ్యానించారు. -మిగతా 2 లో

### ఇరాన్‌పై మళ్లీ భీకర దాడులు..

## సిద్ధమవుతున్న అమెరికా

- 24 గంటల్లోనే ఇజ్రాయెల్‌కు 6,500 టన్నుల ఆయుధ సామగ్రి
- ఇరాన్‌ను చర్చలకు రప్పించడమే లక్ష్యం

2 లో



# నేడు మీ ఫోన్‌కు అలర్ట్..

మొదటి తరువాయి




నిర్ధారించుకోవడానికి ఈ జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహిస్తోంది.

**అమిత్ షా చేతుల మీదుగా ప్రారంభం..**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఈ మొబైల్ ఆధారిత విపత్తు కమ్యూనికేషన్ వ్యవస్థను అధికారికంగా ప్రారంభించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎటువంటి నెట్వర్క్ జాప్యం లేకుండా వేగంగా హెచ్చరికలను పంపడం ఈ సిస్టమ్ ప్రత్యేకత. కాబట్టి, మీ ఫోన్‌కు ఇటువంటి 'టెస్ట్ అలర్ట్' వచ్చినప్పుడు అది కేవలం వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమని గుర్తించండి.

### భగ్గుమన్న కమర్షియల్

# సిలిండర్ ధర



మొదటి తరువాయి

బేకరీలు వంటి వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.993 పెంచింది. ఈ పెంపుతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ రేటు రూ.3,315కు చేరింది. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.3,071కి చేరుకుంది. ఢిల్లీలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర గతంలో రూ. 2,078.50 ఉండేది. అదేవిధంగా, ముంబైలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.2,031 నుంచి రూ. 3,024కు పెరిగింది. ఇక 5 కిలోల సిలిండర్ ధర రూ.914.50కి పెరిగింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను మూడుసార్లు పెంచింది కేంద్రం. మొదట మార్చిలో రూ.144 పెరగగా, ఏప్రిల్ 1న దాదాపు రూ.200 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా ఇబ్బందులు, పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు వంటి అంశాలు ఈ పెంపునకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగినా.. గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో సాధారణ ప్రజలకు కొంత ఊరట లభించింది. గృహ వినియోగ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా.. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు కూడా యథాతథంగా ఉన్నాయి. మరోవైపు, విమానయాన రంగానికి పెద్ద ఊరటనిస్తూ దేశీయ విమానయాన సంస్థలకు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల్లోనూ కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు.

# తప్పుడు కథనాలు రాయొద్దు

మొదటి తరువాయి

కథనాలపై ఆమె న్యాయపోరాటం చేస్తూ.. చివరకు కోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులను సాధించారు. హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై ధర్మేంద్ర ఫిర్యాదుతో సీసీఎస్‌లో నమోదైన కేసు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. ఈ తరుణంలో తన పరువుకు భంగం కలిగించేలా, తన వ్యక్తిగత జీవితంపై నిరాధారమైన వార్తలను ప్రచారం చేయకుండా ఆదేశించాలని అషురెడ్డి కోర్టును ఆశ్రయించారు. కాగా, అషురెడ్డికి సంబంధించిన నిరాధారమైన విషయాలను ప్రసారం చేయకూడదని తెలంగాణ హైకోర్టు మీడియాను, కంటెంట్ క్రియేటర్లను ఆదేశించింది. ఆమె ప్రైవసీని గౌరవించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.

**ఇన్స్టాలో సుదీర్ఘ పోస్టు..**

కోర్టు ఉత్తర్వుల అనంతరం అషురెడ్డి ఇన్స్టాగ్రామ్‌లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. తనపై వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని, నిరాధారమైనవని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రసారమైన అభ్యంతరకర పోస్టులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి, ఇంకా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తన ప్రైవసీకి భంగం కలిగించవద్దని మీడియాను, నెటిజన్లను కోరుతూనే, తనకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

# తుమ్మిడిహట్టికి... సీఎం రేవంత్

మొదటి తరువాయి

అధికార యంత్రాంగం కసరత్తు

ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. శుక్రవారం జిల్లా ఉన్నతాధికారులు తుమ్మిడిహట్టి ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హరిత, ఎస్పీ నితికా పంత్, అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, ఎమ్మెల్సీ దండే విఠల్ పర్యవేక్షించారు. హెలిప్యాడ్ నిర్మాణం, భద్రతా చర్యలు, సీఎం పర్యటన రూట్ మ్యాప్, బ్యారేజీ నిర్మాణ నమూనాల ప్రదర్శనపై అధికారులు చర్చించారు.

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు ప్రాధాన్యం

ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆసిఫాబాద్ జిల్లాలోని కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. మహారాష్ట్ర సరిహద్దులో ఉండే ఈ ప్రాజెక్టు ఎత్తు విషయంలో గతంలో అనేక చర్చలు జరిగాయి. ఇప్పుడు 150 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి అడుగులు పడుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల స్థానిక ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి పర్యటనతో తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణ పనుల్లో వేగం పెరుగుతుందని జిల్లా రైతాంగం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. పర్యటనకు సంబంధించిన తుది షెడ్యూల్ మరికొద్ది రోజుల్లో అధికారికంగా విడుదల కానుంది.

# జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

మొదటి తరువాయి

అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసు కున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాల కు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా



సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్ట్‌ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్ తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు. సమావేశంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్‌వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ ధమాకా..

మొదటి తరువాయి

నేనున్నానంటూ ముందుకొచ్చాడు. ఈ సీజన్‌లో తొలిసారి అతడి బ్యాట్ నుంచి పరుగులు వచ్చాయి. మొత్తంగా ఈ ఇన్నింగ్స్‌లో అతడు 50 బంతుల్లో 90 రన్స్ చేశాడు. చివర్లో డోనోవాన్ ఫెర్రీరా 14 బంతుల్లో 47 రన్స్ చేసి అజేయంగా నిలిచి జట్టుకు మెరుగైన స్కోరు అందించాడు. ఫెర్రీరా ఈ ఇన్నింగ్స్‌లో 6 సిక్సులు, 2 ఫోర్లు కొట్టాడు.అనంతరం 226 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓపెనర్లు కేఎల్ రాహుల్ (40 బంతుల్లో 75 రన్స్), పథుమ్ నిస్సాంక (33 బంతుల్లో 62 రన్స్) శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 57 బంతుల్లో 110 రన్స్ జోడించి.. గట్టి పునాది వేశారు. చివర్లో వీరిద్దరూ ఔట్ అయినా.. నితీశ్ రాణా (17 బంతుల్లో 33 రన్స్), అశుతోష్ శర్మ (15 బంతుల్లో 25 రన్స్) మ్యాచ్ ముగించారు. దీంతో 19.1 ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్ మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.ఈ విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ ఊపిరి పీల్చుకుంది. ఎందుకంటే ఆ జట్టు వరుసగా మూడు ఓటముల తర్వాత ఈ విజయం సాధించింది. దీంతో ప్లే ఆఫ్స్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన 9 మ్యాచులలో 4 విజయాలు, ఐదు ఓటములతో ఆరో ప్లేసులో ఉంది. మరోవైపు ఈ టోర్నీలో నాలుగో ఓటమి నమోదు చేసిన రాజస్థాన్ రాయల్స్.. 10 లీగ్ మ్యాచులు ముగిశాక నాలుగో ప్లేసులో ఉంది. లీగ్ స్టేజ్ ముగిసే సరికి పాయింట్స్ టేబుల్‌లో తొలి నాలుగు స్థానాల్లో ఉన్న జట్లు ప్లే ఆఫ్స్ చేరతాయి.

# భారత్‌పై భారీ ఉగ్రదాడికి పాక్ కుట్ర!

మొదటి తరువాయి

రాజకీయ ఆకాంక్షలు ఉన్నాయని అధికారులు విశ్లేషిస్తున్నారు. దేశీయంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న అసిమ్ మునీర్, తన ప్రతిష్టను పెంచుకోవడానికి భారత్‌పై ఒక పెద్ద దాడిని ఉపయోగించుకోవాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల్లో మధ్యవర్తిగా నిలిచి అంతర్జాతీయంగా గుర్తింపు పొందాలన్న ఆయన ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో ఆయన దృష్టి మళ్ళీ భారత్‌పైకి మళ్లింది. కశ్మీర్ అంశాన్ని రగిలించడం ద్వారా పాకిస్థాన్‌లో తన ఇమేజ్‌ను పెంచుకుని, భవిష్యత్తులో అధ్యక్ష పీఠాన్ని అధిరోహించాలనేది ఆయన దీర్ఘకాలిక ప్రణాళిక అని ఓ అధికారి తెలిపారు. ఇందుకోసం మునీర్ రెండంచెల వ్యూహంతో ముందుకు వెళుతున్నారు. మొదటి దశలో, కశ్మీర్‌లోని స్థానిక యువతను ఉగ్రవాదం వైపు



ప్రోత్సహించి, చిన్నచిన్న దాడులు చేయించడం ద్వారా లోయలో అశాంతిని సృష్టించడం. దీనివల్ల పర్యాటక రంగం దెబ్బతినడంతో పాటు సరిహద్దుల్లో మోహరించిన భారత భద్రతా బలగాల దృష్టిని అంతర్గత భద్రత వైపు మళ్లించవచ్చు. రెండో దశలో, ఈ అదను చూసి సరిహద్దుల్లోని లాంచ్ ప్యాడ్‌లలో సిద్ధంగా ఉన్న పెద్ద సంఖ్యలోని పాక్ ఉగ్రవాదులను భారత్‌లోకి పంపించి, ఒక భారీ దాడికి పాల్పడటం వారి వ్యూహంలో భాగం. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడానికి పాక్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అది తమ అంతర్గత వ్యవహారమని భారత్ గట్టిగా స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో భారత్ చేత సైనిక చర్యకు ఆస్కారం కల్పించి, దానిని సాకుగా చూపి అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకునేలా చేయాలన్నదే మునీర్ అసలు లక్ష్యమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడి చేసినా పర్వాలేదన్న తెగింపుతో మునీర్ ఉన్నారని, ఆయనకు కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడమే ముఖ్యమని విశ్లేషకులు చెబుతున్నారు.

# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

మొదటి తరువాయి

చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో



కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## ఇరాన్‌పై మళ్లీ భీకర దాడులు.. సిద్ధమవుతున్న అమెరికా

**-24 గంటల్లోనే ఇజ్రాయెల్‌కు 6,500 టన్నుల ఆయుధ సామగ్రి**

**-ఇరాన్‌ను చర్చలకు రప్పించడమే లక్ష్యం**

**వాషింగ్టన్**

ఇరాన్‌పై మళ్లీ భీకర దాడులకు అమెరికా సిద్ధమవుతున్నదా? 24 గంటల్లో ఇజ్రాయెల్‌కు అమెరికా 6,500 టన్నుల ఆయుధ సామగ్రి తరలించడంతో ఇదే అనుమానం వ్యక్తమవుతున్నది. రెండు కార్గో నౌకలు, పలు విమానాల్లో ఈ సామగ్రి చేరుకుంది. భూతల, గగనతల దాడులకు వినియోగించే ఆయుధాలు, మందుగుండు సామగ్రి, మిలిటరీ ట్రక్కులు, జాయింట్ లైట్ టాక్టికల్ వాహనాలు ఇందులో ఉన్నట్టు ఇజ్రాయెల్ రక్షణ శాఖను ఉటంకిస్తూ ఇజ్రాయెల్ టైమ్స్, ద జెరూసలేం పోస్ట్ వెల్లడించాయి. ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్‌కు అమెరికా 1,15,600 టన్నుల మిలిటరీ సామగ్రిని అందజేసింది. ఇరాన్‌ను చర్చలకు రప్పించడమే లక్ష్యంగా అమెరికా తాజా దాడులకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తున్నది.

## ధరలపై తాము ముందే చెప్పాం

మొదటి తరువాయి

ధరలు పెరుగుతాయని రాహుల్ గాంధీ మంగళవారం పేర్కొన్నారు. 'అలర్ట్‌గా ఉండండి.. ఎన్నికల వల్ల కలిగిన ఉపశమనం ఇక ముగిసినట్టే. ఇంధన ధరలు తక్కువగా ఉన్నప్పుడు మోదీ ప్రభుత్వం లాభాలను దండుకుంది. ఇప్పుడు ధరలు పెరిగాయి కాబట్టి ధరాభారాన్ని ప్రజలపై పెడుతుంది' అని రాహుల్ అప్పట్లో విమర్శించారు

## కవిత భయంతో మేల్కొన్న కేసీఆర్

మొదటి తరువాయి

హైడ్రా గురించి కేసీఆర్ చదువుకుంటే మంచిదని హితవుపలికారు. కబ్జాల నుంచి విముక్తి కల్పిస్తే కేసీఆర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి అని ప్రశ్నించారు. హైడ్రా వల్ల బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది కలుగుతోందన్నారు. సిటీ చుట్టూ ఉన్న చెరువులను ఆ పార్టీ నేతలే కబ్జా చేశారని ఆరోపించారు. గులాబీ పార్టీ నేతలు ఎందుకు సభలు పెడుతున్నారని పీసీసీ చీఫ్ నిలదీశారు. తాము చేసిన డిక్లరేషన్లు అమలు చేస్తున్నామని.. త్వరలోనే పదవుల భర్తీ ఉంటుందని స్పష్టం చేశారు. నాలుగు రోజుల క్రితం పదవుల భర్తీపై చర్చించినట్లు తెలిపారు. మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్‌ల
# రద్దుకై పోరాటంచేయాలి

**-సిపీఎం.**



**నిడమానూరు మే.01 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, ప్రజావ్యతిరేక చట్టాలకు, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులంతా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. నిడమనూరు మండల కేంద్రంలో వివిధ రంగాల సంఘటిత రంగ కార్మికులతో కలిసి సిఐటియు, సిపిఎం జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం కావాలని, శ్రమ దోపిడి కి, సామ్రాజ్యవాద పెట్టుబడిదారు దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా 1886 సంవత్సరంలో పెట్టుబడిదారులకు కార్మికుల కు మధ్య జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలర్పించారని వారన్నారు. ఆ పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో కార్మిక హక్కులు చట్టాలు చేయబడ్డాయని నేడు వాటిని అన్ని కార్మిక సంఘాలు ఆ ఫలాలను అనుభవిస్తున్నారని మరికొన్ని సాధించుకోవడానికి కార్మికులు ఐక్యంగా పోరాటాలు కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మోడీ మూడోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, నిరంకుశంగా వివరిస్తూ నాడు సాధించుకున్నా ను చట్టాలను కాలరాస్తూ కొత్తగా నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకొచ్చిందని దాని ద్వారా కార్మిక హక్కులన్నీ కాలరాయపడుతున్నాయని అన్నారు. సమ్మెకు కనీస వేతన హక్కు ప్రశ్నించే తత్వాన్ని పూర్తిగా చంపివేయలని మోడీ ప్రభుత్వం నియంతలాగా వ్యవహరిస్తుందని, తిరిగి మళ్లీ 12 గంటల పని విధానాన్ని ఈ దేశంలో ప్రవేశపెట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని దానికి వ్యతిరేకంగా కార్మికులంతా పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకోవడంలో కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు మే డే ఎర్రజెండా సొత్తు అని కార్మికులంతా ఎర్రజెండా పక్షాన వాడవాడల గ్రామ గ్రామాన పల్లె పల్లె న మేడే వారోత్సవాలు నిర్వహించాలని వారు కోరారు. అనంతరం సిపిఎం మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య జయంతి నీ ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి, ఆకారపు నరేష్, కుంచెం శేఖర్, వింజమూర్ శివ, మలికంటి చంద్రశేఖర్, ముత్యాల కేశవులు, నల్లబోతు సోమయ్య, బొడ్డు లింగయ్య, కోదండ చరణ్ రాజు, గుత్త శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, మణెమ్మ, అంజమ్మ, వెంకటమ్మ, ధనమ్మ, మౌనిక, ఆది మల్ల క్రాంతి, కోటేష్, విష్ణు, వింజమూరు పుల్లయ్య, వింజమూరి రామచంద్రు ,మైసయ్య, సాంబయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండలో ఘనంగా 140వ మేడే ఉత్సవాలు

**దేవరకొండ మే.01 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పట్టణం మరియు మండల పరిధిలో ను 140 వి మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా పడమటి పల్లి, కొండభీమనపల్లి, ఎల్లారెడ్డిభావి, జిల్లపల్లి,పాత్లవత్ తండా,గొట్టిముక్కల, తూర్పుపల్లి,దేవరకొండ పట్టణంలోని ఆర్టీసి డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్, మార్కెట్ యార్డ్ సివిల్ సప్లై అమాలి సంఘం,భవన నిర్మాణ,తాపీ మేస్త్రీల అడ్డా, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్,వివిధ హమాలీ సంఘాల అడ్డాల వద్ద సిపిఐ, ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించి అనంతరం పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అనంతరం వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,పట్టణ కార్యదర్శి వలమల్ల



ఆంజనేయులు,మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు పార్టీ ప్రజాసంఘాల బాధ్యులు పల్లా రంగారెడ్డి,జూలూరు వెంకట్రాములు ,గంగిడి రాంరెడ్డి,నీలా వెంకటయ్య ఎండి మైనుద్దీన్,కిన్నెర యాదయ్య,జక్కా మాధవరెడ్డి,నాయకులు జూలూరి జ్యోతిబస్,కాటం గోవర్ధన్,పగిళ్ల బుచ్చయ్య,అలామోని మల్లయ్య,కిన్నెర భారీములు,శ్రీపతి భూపాల్ రెడ్డి,లింగంపల్లి వెంకటయ్య, ఎండి వాహబ్,డివి నారాయణ,ఇరుగదిండ్ల శ్రీనివాస్,రాజమల్లయ్య, మన్సూర్, గెలమోని రమేష్, ఉడుత సాలెశ్వర్, వెంకట్ రెడ్డి,కావాలి బలరాం, కడారి నర్సింహా, ఉడుత జంగయ్య, మావిళ్ల వెంకటయ్య,పల్లె ప్రభాకర్, ఇప్పలపల్లి రాజు,ముడి రాజు,కె అనిల్, బచ్చగాళ్ల కృష్ణయ్య, లక్ష్మయ్య,కృష్ణవేణి, సత్తమ్మ, రమణమ్మ, అలివేలు, ఇందిరమ్మ,రమేశ్వరమ్మా ఎం సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## టీయూసీఐ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు



**హబ్సిగూడ, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హెచ్ఎంటి కాలనీలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. యూనియన్ నాయకులు మే డే జెండాను ఆవిష్కరించి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ, మే డే స్ఫూర్తిని ప్రజల్లో చైతన్యంగా నిలిపారు

## ధూళికట్ట బౌద్ధస్థూపంలో ఘనంగా బుద్ధపూర్ణిమ జయంతి



**ఎలిగేడు, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలం ధూళికట్ట, జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామాల మధ్యనున్న అతిప్రాచీన ధూళికట్ట బౌద్ధస్థూపం వద్ద శుక్రవారం బుద్ధపూర్ణిమ సందర్భంగా బుద్ధ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "గౌతమ బుద్ధ బోధనలు అనురణీయమైనవి. ఆయన చూపిన మార్గంలో యువత నడవాలి. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడమే బుద్ధ ఆశయం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ధూళికట్ట, వడుకాపూర్ సర్పంచులు పుల్లూరి వేణుగోపాలరావు, మారం కొమురయ్య, ఉపసర్పంచులు, బౌద్ధ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణంపై గ్రామసభ



**ఎలిగేడు, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ముప్పిరితోట గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మతల్లి ఆలయం ఎదురుగా రోడ్డు అవతల మాతా ఆలయం ఉండటంతో ప్రయాణం ఇబ్బందిగా ఉందని గౌడసంఘం గుర్తించింది. దీనిపై ఆలయాన్ని ఎల్లమ్మతల్లి ఆలయం ముందుకు నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. అయితే పరిసర ప్రజలు అభ్యంతరం తెలపడంతో గత ఐదు రోజులుగా వాగ్వాదాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం తాత్కాలిక సర్పంచ్ మారం రాయమల్లు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. సమావేశంలో వాగ్వాదాలు చోటుచేసుకోవడంతో పోలీసు బందోబస్తు మధ్య ఆలయం వద్ద కొలతలు తీసారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, వార్డు సభ్యులు, గౌడసంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద నగర్ రామకృష్ణ వీధి లో మే డే వేడుకలు.



**కూకట్పల్లి ఏప్రిల్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు మేడే కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు వెల్ఫేర్ కమిటీ సభ్యుల కాలనీవాసుల సమక్షంలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుడు జవాన్ కుమార్ ముఖ్య అతిథిగా అధ్యక్ష కార్యదర్శులు కార్మికులచే కేక్ కట్ చేయించి స్వీట్లు పంచి పెట్టడం జరిగింది జె పురందరెడ్డి అధ్యక్షులు మాట్లాడుతూ మా కాలనీలో ప్రతి సంవత్సరము కార్మికులకు సుమారు 50 మంది కార్మికులకు శాలువలతో సన్మానం చేసి వారి సమక్షంలో కేకు కట్ చేసి మిఠాయిలు పంచటం జరుగుతున్నది మేము కార్మికులకు మా తోటి సోదరి సోదరులుగా భావిస్తూ వారితో ఎల్లప్పుడు కలిసిమెలిసి కాలనీ కోసము పనులు చేయించడం జరుగుచున్నది ఈ కార్యక్రమంలో కార్మికులు రమేష్ నాయక్ విజయ్ అప్పలరాజు శ్రీనివాస్ మహిళా కార్మికులు అనసూయమ్మ వెంకటమ్మ కమిటీ సభ్యులు సూర్యనారాయణ శ్రీనివాస్ రెడ్డి సునీల్ పటేల్ కిషోర్ జలంధర్ రెడ్డి శ్రీధర్ నరేందర్ రెడ్డి మూర్తి టైగర్ పురుషోత్తం తదితరులు పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు కార్యదర్శి రాంచందర్రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులకు కాలనీవాసులకు కమిటీ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపారు

# డిండి మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలు




**దేవరకొండ మే.01 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
డిండి మండలం వ్యాప్తంగా మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తవక్లాపూర్, రమంతపూర్, ఖానాపూర్, కందుకూర్ ,ఎర్రారం, గోనబోయినపల్లి డి.నెమలిపూర్ , కామేపల్లి,సంఘం ల వద్ద,భవన నిర్మాణ, తాపీ మేస్త్రీల అడ్డాలు, తవక్లాపూర్ హమాలీ కార్మిక సంఘం వివిధ సంఘాల, ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించిన నూనె వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, మండల అధ్యక్షులు పుష్పాక లింగమయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బుష్పాక సాయిలు, ఎలిమినేటి దేవయ్య, ప్రవీణ్,నాగిళ్ల సహదేవ్, గుడిచర్ల శ్రీనివాసులు ,వాడపల్లి నాగయ్య, నూక మల్లేష్,దాసరి ఆంజనేయులు ,కొప్పుల నాగేష్ , ఏ ఙుక సత్తయ్య ,గోరటి సైదులు ,ఎత్తప్ప వెంకటేష్,తిరుపతయ్య ,నాగయ్య, మల్లేష్ ,జోహార్ లాల్ ,విష్ణు ,శీను ,తదిరులు పాల్గొన్నారు.

## మధు కుటుంబానికి భట్టి విక్రమార్క భరోసా



**మిర్యాలగూడ, ఏప్రిల్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దివంగత సిపీఆర్వో మధుసూదన్ కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మధు పాత్రికేయ విలువలకు నిలువెత్తు ప్రతిరూపం. వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావం ఆదర్శప్రాయం" అని అన్నారు. కుటుంబ సభ్యుల అభ్యర్థనలపై స్పందిస్తూ, మధు సతీమణి జ్యోతికు శాశ్వత బదిలీ, కుమారుడు వెంకట్ సూరజ్కు ఉద్యోగ సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. "మధు కుటుంబ భవిష్యత్తు బాధ్యత నా దే" అని స్పష్టం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు బతుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, పార్టీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులతో సహపంక్తి భోజనం చేసిన డిప్యూటీ సీఎం



**మిర్యాలగూడ, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మే డే సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మిర్యాలగూడలో కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కార్మికుల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సానుకూలంగా పనిచేస్తోంది" అని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస నేత, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్‌ల రద్దు పోరాటం -- సిఐటియు



**అడవిదేవులపల్లి, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ చినేని రాంబాబు మాట్లాడుతూ, "కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయి. మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యమై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలి" అని పిలుపునిచ్చారు. బస్‌స్టాప్‌లో కార్మికులతో కలిసి ఎర్రజెండాలను ఎగురవేసి, ఎనిమిది గంటల పని విధానం కోసం 1886లో జరిగిన పోరాటాన్ని స్మరించారు. "మోడీ ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని చూస్తోంది. దానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలి" అని ఆయన అన్నారు. కార్యక్రమంలో రేగులగడ్డ ఆంజనేయులు, అల్లాని కోటయ్య, దేవత సైదులు, కె. నాగేశ్వరరావు, రాంబాబు, బి. ఆది, రూప్వా సంజీవ, మల్లయ్య, కమలాకర్, వెంకన్న, గబ్బర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండలంలో మే డే ఉత్సవాలు





**మర్రిగూడ, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యరగండ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ కార్మికులను శాలువాలతో సత్కరించి, "గ్రామాభివృద్ధి శ్రామికుల శ్రమతోనే సాధ్యం" అని అన్నారు. శివన్నగూడలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు జరిగాయి. జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికుల హక్కుల కోసం నినాదాలు చేశారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ, "మహిళలకు ఫ్రీ బస్సు వల్ల ఆటో గిరాకి తగ్గింది. ప్రభుత్వం జీవనభృతి ఇవ్వాలి" అని కోరారు. కార్యక్రమాల్లో సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# 29వ రోజు కు చేరిన నాదర్గుల్ రైతుల భూపోరాటం

- స్పందించని ప్రభుత్వం



**సరూర్‌నగర్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాదర్గుల్ గ్రామ రైతులు 373.22 ఎకరాల ప్రభుత్వ భూమి కోసం చేపట్టిన భూపోరాటం 29వ రోజుకు చేరుకుంది. కాస్‌బాగ్ సర్వే నం.613/119లో సాగు చేస్తున్న హక్కుల కోసం వారు వంటావార్పుతో నిరసన కొనసాగిస్తున్నారు. రైతులు మాట్లాడుతూ, "ఇంతకాలం పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. జీవనాధారమైన భూములు దక్కే వరకు ఆందోళనలు కొనసాగిస్తాం" అని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉద్యమాన్ని విస్తరించి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

# మేడే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని దినానికై ఉద్యమిద్దాం

-- సిపిఎం పిలుపు





**నల్లగొండ--తిప్పర్తి, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నల్లగొండ మండలంలోని కాకులకొండారం, జి. చెన్నారం గ్రామాల్లో జెండా ఆవిష్కరణ అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, "చికాగో పోరాటం ఫలితంగా ఎనిమిది గంటల పని దినం సాధించాం. కానీ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తోంది. కార్మికులు, కర్షకులు ఐక్యమై పోరాడాలి" అని పిలుపునిచ్చారు. తిప్పర్తి మండల కేంద్రంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మార్కెట్ యార్డ్ నుండి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. జిల్లా కమిటీ సభ్యుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, మండల కన్వీనర్ భీమగాని గణేష్ మాట్లాడుతూ, "పోరాటం ద్వారానే హక్కులు సాధించవచ్చు. కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని విధానం, లేబర్ కోడ్‌లతో కార్మికులను అణగదొక్కుతోంది. కార్మిక--కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో సిపిఎం, సిఐటియు నాయకులు, సర్పంచులు, కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు



**కల్వకుర్తి, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశు రాములు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సవరించడం సరైంది కాదు. కార్మికులకు పనికి తగ్గ వేతనం చెల్లించాలి" అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాలూకా సహాయ కార్యదర్శి దార దాసు, నాయకులు నేరటి రాజు, పోలె పురుషోత్తం, గంజి శివుడు, బ్రహ్మం, వాడాల బాలస్వామి, ఓర్సు లక్ష్మణ్, అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ ఆసుపత్రిలో ఉయ్యాల కార్యక్రమం ప్రారంభం




**మర్రిగూడ, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మర్రిగూడ ఆసుపత్రిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఉయ్యాల కార్యక్రమం ప్రారంభమైంది. సీడీపీఓ సక్కుబాయి మాట్లాడుతూ, "ఆర్థిక ఇబ్బందుల కారణంగా పిల్లలను పోషించలేని కుటుంబాలకు ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది. జేజే యాక్ట్ ప్రకారం పిల్లల కొనుగోలు--అమ్మకం నేరం. పిల్లలు కావాలనుకునే వారికి ప్రభుత్వమే దత్తత ఇస్తుంది" అని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ శంకర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాలిని, ఐసిడిఎస్ సూపర్వైజర్ వైష్ణవి, డిసిపియూ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాల కోసం ఐక్య పోరాటం

- కోమగల రాజు




**కందుకూరు, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కందుకూరు మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిల్లా కార్యవర్గ సభ్యుడు కోమగల రాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి. దత్తు నాయక్ మాట్లాడుతూ, "చికాగో పోరాటం ఫలితంగా కార్మికులు ఎనిమిది గంటల పని చట్టాలు, కనీస వేతనాలు సాధించారు. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తున్నాయి. వాటి రద్దు కోసం ఐక్యంగా పోరాడాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సిపిఐ మండల కార్యదర్శి కోమగల రాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో పి. దేవేంద్ర గౌడ్, యాదగిరి, శివ, ప్రవీణ్, రాకేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గేదె మృతి

- సర్పంచ్ ఆరోపణ



**మహేశ్వరం, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గంగారం గ్రామంలోని మైలార్ బై తండాకు చెందిన రైతు మునావత్ పాండు పొలంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలిన కరెంట్ షాక్‌తో ఆయన పాడి గేదె మృతి చెందింది. ఈ ఘటనతో రైతుకు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లింది. గ్రామస్తులు, రైతులు విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎం. దేవేందర్ నాయక్ ఘటనను తీవ్రంగా ఖండించి, బాధిత రైతుకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అధికారులను కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు, పశువైద్య అధికారులు, విఆర్ఓ సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికులే వెలుగు -- ఎంగలి ప్రసాద్



**ఆమనగల్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ 327 విద్యుత్ కార్మికులు మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. విద్యుత్ కార్మికులే దేశానికి, రాష్ట్రానికి వెలుగు తీసుకొస్తున్నారని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా కార్మిక సోదరులను శాలువాలతో సత్కరించి, మిఠాయిలు పంచి ఆనందంగా మేడే పండుగ జరుపుకున్నారు. కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ యూనియన్ కార్మికులు శ్రీశైలం, కుమార్, బాను రాజు, మెకానిక్ బాబా, ఎంపీపీ విజయ్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొండల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి.


అదనపు కలెక్టర్




**మహబూబాబాద్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరిగింది. అదనపు కలెక్టర్ రెవిన్యూ కె. అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంది" అని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 2 నుండి 10 వరకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. బాల కార్మికులపై ఫిర్యాదులకు తక్షణమే స్పందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ బోధకుడు శ్రీకాంత్, ఎన్‌కే ఆగ్రో ఎక్స్‌పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉత్తమ కర్మాగారంగా, ఒక బాల కార్మికుడిని కాపాడి తిరిగి చదువుకు చేర్చినందుకు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ ఓ. రమేష్, లేబర్ అధికారి క్రాంతి, ఉపాధి అధికారి టి. రజిత, సి.డబ్ల్యు.సి చైర్మన్ నాగావాణి, ఐటిఐ ప్రిన్సిపల్ బాబు, అధికారులు, కళాకారులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# లాలపల్లిలో పోచమ్మ తల్లి, మహాలక్ష్మి, భూలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట





**ఎలిగేడు, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లాలపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి, మహాలక్ష్మి, భూలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట శుక్రవారం వైభవంగా జరిగింది. అనంతరం అన్నప్రసాదం వితరణ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ, "ఈనెల 5న అన్ని కులాల వారు బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవార్లకు సమర్పిస్తారు. 6న ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి" అని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ ముత్కల రమ్య, నాయకులు ఏలేటి రాజేశ్వర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చిగుర్ల జగ్గయ్య, పెద్ది శ్రీనివాస్, గుడుగుల రాజేశం, తాటికొండ సాగర్, కట్ట బాపు చారి, పురెల్ల రంగస్వామి, సామనపల్లి రాజేశం, బాసంపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే ఉత్సవాలు





కార్మికులను సన్మానించి నూతన దుస్తులు అందజేస్తున్న ఎలిగేడు సర్పంచ్ కప్పుల ప్రవీణ్



రాములపల్లి లో కార్మిక సంఘాల జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ సిద్ధి తిరుపతి యాదవ్

**ఎలిగేడు, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎర్రజెండాలను ఎగురవేసి కార్మికుల ఐక్యతను ప్రతిబింబించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులను సన్మానించి, నూతన దుస్తులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిది. వారి కృషిని గుర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముంజం నరేశ్, కార్యదర్శి అంజలి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్మికులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని దినానికై ఉద్యమిద్దాం

**కంబాలపల్లి ఆనంద్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు .**




**దేవరకొండ మే 01(నీలగిరి ఎక్స్ ప్రెస్).** పి.ఏ.పల్లి. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) గనిపల్లి శాఖ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కల్పించాలని కార్మికులు పెట్టుబడిదారుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. ఆ పోరాట ఫలితంగానే ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారనని

1886 మే 1న జరిగిన ఈ పోరాటాన్ని ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గ పోరాట దినంగా గుర్తిస్తూ పాటిస్తున్నారు. ఆ ఉద్యమంలో ఎనిమిది మంది కార్మిక నాయకులు తమ ప్రాణాలను అర్పించగా, వారి త్యాగాల ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినం అమలవుతోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య,పెరిక విజయ్ కుమార్, ఎస్ ఎఫ్ ఐజిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రైతు బిడ్డ కాదు - రైతు ద్రోహి: ఎమ్మెల్సీ రవీందర్ రావు



**మహబూబాబాద్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహబూబాబాద్ ముడుపుగల్ ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు వరి రైతుల సమస్యలపై మండిపడ్డారు. "ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. ఆన్‌లైన్ ప్రక్రియ పేరుతో రైతులను గందరగోళానికి గురి చేస్తోంది. క్వింటాకు ఐదు కిలోల తరుగు పేరుతో దోపిడీ జరుగుతోంది" అని ఆరోపించారు. "రేవంత్ రెడ్డి నిజంగా రైతు బిడ్డ అయితే కొనుగోలు కేంద్రాలకు వచ్చి రైతుల గోస వినాలి. కానీ ఏసీ గదుల్లో కూర్చుని ప్రగల్భాలు పలుకుతున్నాడు. ఇది రైతు ద్రోహం" అని మండిపడ్డారు. మొక్కజొన్న, సన్‌ఫ్లవర్ పంటలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు పది రోజులుగా కళ్లాల దగ్గరే నిద్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించిందని గుర్తుచేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని, లేనిపక్షంలో బీఆర్‌ఎస్ పార్టీ రైతుల పక్షాన తీవ్రస్థాయిలో పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో రాణించాలి

**- కౌన్సిలర్ పాపిశెట్టి రాము**



**అమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** గృహిణి అయిన ప్రతీ మహిళ స్వయం ఉపాధి కోసం శిక్షణ తీసుకొని ఉపాధి పొందే స్థాయి నుంచి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. శుక్రవారం మే డే పురస్కరించుకొని జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని 80 మంది మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి కౌన్సిలర్ పాపిశెట్టి రాము చేతుల మీదుగా సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ పొంది పూర్తి చేసిన మహిళలు స్వయం ఉపాధితో జీవితంలో స్థిరపడ్డాలని సూచించారు. కార్యక్రమంలో జెఎస్‌ఎస్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ పి. అంజలి, ట్రైనర్స్ ఆఫ్రీన్ బేగం, కమటం విజయ మరియు నాయకులు అనంతుల సైదులు గౌడ్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

# అన్ని వార్డుల్లో అభివృద్దే లక్ష్యం

**- చైర్మన్ పత్యానాయక్**




**ఆమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పార్టీలకతీతంగా ఆమనగల్లు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఛైర్మెన్ పత్యానాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఆదర్శ నగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ సునీత ప్రశాంత్, కో ఆప్షన్ సభ్యురాలు హలీమా బేగం లతో కలిసి ఛైర్మన్ పత్యానాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని అన్ని వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మున్సిపాలిటీ లక్ష్యమని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందచేత

**శాలిగౌరారం, మే 01(నీలగిరి ఎక్స్ ప్రెస్).** మండల పరిధిలో ని పెర్కకొండారం గ్రామానికి చెందిన కొరివి లక్ష్మమ్మ ఇటీవలే అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీ ల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వేముల ఆంజనేయులు,ఏదుళ్ల భాస్కర్ రెడ్డి,భీమనబోయిన సైదులు,యమగాని వీరేందర్,తాడోజు ఈశ్వరా చారి, మాచర్ల శంబులు,దేవరకొండ అల్లయ్య,దోరెపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ గా రాఘవేందర్ రెడ్డి బాధ్యతలు





**ఆమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ కమిషనర్ గా ఎస్. రాఘవేందర్ రెడ్డి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న కమిషనర్ కమిషనర్ శంకర్ నాయక్ గురువారం అడ్మినిస్ట్రేషన్ శాఖ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, కౌన్సిలర్లు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు కూడా కొత్త కమిషనర్ కు అభినందిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమీషనర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు.

**ఎమ్మెల్యేను కలిసిన నూతన కమిషనర్**

ఆమనగల్లు మున్సిపాలిటీ కమిషనర్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన ఎస్. రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అమనగల్లు పట్టణ అభివృద్ధిపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పనిచేయాలని ఎమ్మెల్యే కమిషనర్ కు సూచించారు. పట్టణ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.

# ఘనంగా మేడే వేడుకలు



**ఆమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో శుక్రవారం మున్సిపాలిటీ కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారిపై మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, నాగిళ్ళ జగన్, ఎనుమల్ల రమేష్, మొక్తల వెంకటయ్య, పుల్లారెడ్డి అనూష శ్రీశైలం ముఖ్య అతిథులుగా హాజరై పారిశుద్ధ్య కార్మికులతో కలిసి సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. కార్మికులకు శాలువాతో ఘనంగా సత్కరించి మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే పోరాటాలతో తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్, శ్రీను నాయక్, శేఖర్ మరియు కార్మికులు రామక్రిష్ణ, రవి, చిట్టిబాబు, సుధాకర్, పట్టాభి, మహేష్, చిన్న, శేఖర్, శ్రీను, యాదమ్మ, హంసమ్మ, పద్మ, నర్సమ్మ, విజయ, మైసమ్మ, జంగమ్మ, బాలమణి, వెంకటమ్మ, అంజమ్మ, పాపమ్మ, సాలమ్మ, పోషమ్మ, లక్ష్మీదేవి తదితరులు ఉన్నారు.

# భీమాతో కార్మికులు ధీమాగా ఉండొచ్చు

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి**



**మహబూబాబాద్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ జరిగింది. కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి కార్మికుడు కార్మిక శాఖ ఆధ్వర్యంలో భీమా చేయించుకుని ధీమాగా జీవించాలి. ఐదు సంవత్సరాల భీమాకు కేవలం రూ.110 మాత్రమే చెల్లించాలి. దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిది" అని అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి శాలిని షాకెల్లి మాట్లాడుతూ, "గుర్తింపు కార్డుల ద్వారా ప్రమాద భీమా, ఆరోగ్య సహాయం, పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం లభిస్తుంది" అని వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడాల సత్యనారాయణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ, పారా లీగల్ వాలంటీర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా మే డే వేడుకలు ..

**- కార్మికులకు సన్మానం**



**అమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మే డే పురస్కరించుకొని అమనగల్లు వ్యవసాయ మార్కెట్‌లో చైర్ పర్సన్ గీతా నర్సింహ ఆధ్వర్యంలో కార్మికుల పట్ల గౌరవాన్ని చాటుతూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్మికులను శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గీతా నర్సింహ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలిచే కార్మికుల శ్రమ వల్లే మార్కెట్ కార్యకలాపాలు సజావుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల కష్టం సమాజ అభివృద్ధికి మూలస్తంభమని అన్నారు. ప్రభుత్వం మరియు సంస్థలు కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, నాయకులు శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఇంటి నిర్మాణానికి 'సర్పంచ్ సత్యం ' చేయూత




**ఆమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మండల పరిధిలోని సింగంపల్లి గ్రామానికీ చెందిన చింతకింది శంకరమ్మ జంగయ్య ఇంటి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ శానమోని సత్యం చేయూతనందించారు. శుక్రవారం సొంత డబ్బులతో శంకరమ్మ జంగయ్య ఇంటి నిర్మాణానికి 20 సిమెంట్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగంపల్లి గ్రామంలో పేదలను ఆదుకోవడమే తన లక్ష్యమని తెలిపారు. గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీంద్ర, వార్డు సభ్యులు తానేశ, అయోధ్య మరియు నాయకులు వెంకటయ్య, యాదయ్య, వెంకటేష్, శేఖర్, వంశీ, ప్రభాకర్, శ్రీశైలం, గోవర్ధన్, నాగేష్, చింటూ, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సాయి ఆప్టికల్స్ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**ఆమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి ఆప్టికల్స్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని డాక్టర్ ఆప్టోమెట్రిస్ మల్లేష్ తెలిపారు. హైదరాబాద్ పుష్పగిరి కంటి వైద్యశాల సహకారంతో శుక్రవారం పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి ఆప్టికల్లో సుమారు 74 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు అప్టోమెట్రిస్ట్ మల్లేష్ తెలిపారు. సుమారు 43 మందికి కంటి వైద్య చికిత్సలు నిర్వహించినట్లు, ప్రతి ఒక్కరికి మెరుగైన కంటి చూపు వచ్చేవరకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని, ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే తపనతో పుష్పగిరి కంటి వైద్యశాల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు, ప్రతి ఒక్కరూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ఆలయంలో వైభవంగా గరుడ సేవ




**ఎలిగేడు, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ముప్పిరితోట గ్రామంలోని శ్రీ మదలమేల్మంగా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం గరుడ సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం, సాయంత్రం హవనం, బలిహరణం, వసంతపూజ, దోపోత్సవం వంటి ప్రత్యేక పూజాకార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొండపాక రామాచార్యులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

**- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**
**- ముర్తుజపల్లిలో హనుమాన్ దేవాలయ అభివృద్ధికి 5 లక్షల విరాళం**

**ఆమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని మూర్తుజపల్లిలో హనుమాన్ దేవాలయ పునః ప్రతిష్ఠాపన మహోత్సవంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయాలు భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు తార్కాణాలని, తరచూ దేవాలయాలను సందర్శించడానికి కొంత సమయం కేటాయించాలని ఆయన సూచించారు.



కార్యక్రమంలో కర్నాటి శ్రీధర్ రెడ్డి, కొండల్ రెడ్డి, దిలీప్ రెడ్డి, వీరారెడ్డి, నాగార్జున రెడ్డి, ఇంద్రారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చంద్ర రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రాంరెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన్‌డే విజయం



**గంగాధర, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలో గంగాధర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుఫా క్రికెట్ అకాడమీతో వన్‌డే లీగ్ మ్యాచ్ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన సుఫా జట్టు 33.3 ఓవర్లలో 182 పరుగులకు ఆలౌటైంది. అనంతరం రెండో బ్యాటింగ్ చేసిన గంగాధర జట్టు 22 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 183 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో షానగర్ పంచాయత్ సెక్రటరీ పొన్నం మధు (ఎక్స్ ఆర్మీ), గంగాధర కోచ్ విజయ్, ఠాగూర్, కట్ల శ్రీనివాస్, ఉపేందర్, వివేక్, శ్రీకాంత్ పాల్గొన్నారు. స్థానిక క్రికెట్ అభిమానుల మధ్య ఉత్సాహంగా జరిగిన ఈ పోటీలో గంగాధర జట్టు ఘన విజయం సాధించింది.

## అంగరంగ వైభవంగా అమ్మవారికి సహస్ర దీపారాధన



**కరీంనగర్ రూరల్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పౌర్ణమి సందర్భంగా నగునూరులోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి పల్లకి సేవ, ఉయ్యాల సేవలతో పాటు సహస్ర దీపారాధన, విశేష హారతి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్‌తో పాటు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దీపారాధనతో ఆలయం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయి భక్తులు భక్తిప్రపత్తులతో ప్రార్థనలు చేశారు. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ విశేష పూజలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయి.

## 21వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



**కరీంనగర్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మా పాలకవర్గం ప్రధాన లక్ష్యం అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 21వ డివిజన్‌లో పర్యటించిన ఆయన, స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగంతో కలిసి సీసీ రోడ్డు మరియు మంచినీటి పైపులైన్ పనులకు భూమిపూజ చేశారు. ఈ పనులకు నగరపాలక సంస్థ నిధుల నుండి రూ.10 లక్షలు కేటాయించబడ్డాయి. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను మేయర్ ఆదేశించారు. నగర అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాల పనులు నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## అంకిత భావం సేవలకు చిరస్థాయి గుర్తింపు

**- కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా**




**ఆమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** విధి నిర్వహణలో ప్రదర్శించే అంకితభావం సమాజంలో చిరస్థాయిలో కీర్తింపబడుతాయని కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం లభించే విశ్రాంత సమయం తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా పాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆప్తాలమిక్ అధికారి వీరమల్ల వెంకటస్వామి శుక్రవారం.పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలువురు అధికారులు సన్మాన కార్యక్రమానికి హాజరై ఆప్తాలమిక్ అధికారి వీరమల్ల వెంకటస్వామి శాలువాతో సత్కరించారు. అనంతరశీ వెంకటస్వామి అధికారిగా చేసిన సేవలను ప్రశంసించారు.


## కాంగ్రెస్ కు వెన్నెముక సేవాదళ్

**- మంత్రి సీతక్క**



**ఆమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక దాని అనుబంధ విభాగమైన సేవాదళ్ అని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో శుక్రవారం సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమర్థ శిక్షణ శిబిరానికి ఆమె హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడానికి, పార్టీ సంస్థాగత బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ శిక్షణ శిబిరంలో చర్చించడం మంచి పరిణామమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి సీతక్కను సేవాదళ్ కార్యదర్శి కానుగుల దశరథం శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులతో పాటు, పలువురు సీనియర్ నాయకులు, రాష్ట్రవ్యాప్తంగా సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన గోలి శ్రీనివాస్ రెడ్డి



**ఆమనగల్లు, మే 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పట్టణ కేంద్రానికి చెందిన బోడ నరేష్ (దిశ రిపోర్టర్) నూతన గృహప్రవేశ వేడుకకు శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొనీ తీర్థప్రసాదాలు స్వీకరించారు. కొత్త ఇంటిలో నరేష్ కుటుంబానికి అన్ని విధాల మంచి జరగాలని ఆకాంక్షించారు. సుఖసంతోషాలతో జీవితం సాగాలని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆయన ఆశీర్వదించారు. వేడుకల్లో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, 8వ వార్డు కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, అనంతుల సైదులు గౌడ్, చలిచీమల సతీష్, శ్రీను నాయక్, వర్షిత్ మరియు రిపోర్టర్లు రమణారెడ్డి, ఆనంద్, నిరంజన్, అబ్దుల్ కలీం తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో వైశాఖ పౌర్ణమి యజ్ఞం



**కరీంనగర్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో వైశాఖ బుద్ధపౌర్ణమి సందర్భంగా పౌర్ణమి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ యజ్ఞంలో పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పుల్లల శ్యామ్ పాల్గొన్నారు. శంకర్ ఆర్యన్ యజ్ఞాన్ని గావించారు. కార్యదర్శి అన్నా రెడ్డి మాట్లాడుతూ పౌర్ణమి రోజు పవిత్రమైనదని, ఆధ్యాత్మిక సాధనాలు, పూజలు చేయడం వల్ల విశేష ఫలితాలు కలుగుతాయని తెలిపారు. అదనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్, రావుగట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళ దేవి, డాక్టర్ చక్రవర్తుల రమణ చారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్, పోలు సత్యనారాయణ, డాక్టర్ నాళ్ళ సత్య విద్యాసాగర్, ఉపాధ్యాయులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పౌర్ణమి యజ్ఞం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులకు విశేష అనుభూతిని కలిగించింది.

## ఘనంగా 141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సంబరాలు




**కరీంనగర్/హుస్నాబాద్/తిమ్మాపూర్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ పట్టణంలో పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాలు ఎగురవేశారు. సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి మాట్లాడుతూ లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరిస్తున్నాయని, ఎనిమిది గంటల పని దినాన్ని రక్షించుకోవాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మేడే జెండాను ఎగరవేసి మాట్లాడుతూ చికాగో పోరాటం ఫలితంగానే కార్మికులు హక్కులను పొందారని, నేటి కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కోవడానికి మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్‌లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మేడే వేడుకలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెడుతున్నారని, వారి శ్రమ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో సీఐటీయూ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి వెనుక కార్మికుల శ్రమే ఉందని, వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలు కార్మికుల ఐక్యత, శ్రమ గౌరవాన్ని ప్రతిబింబిస్తూ ఘనంగా జరిగాయి.

## రాజీవ్ రహదారిపై గోర రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**తిమ్మాపూర్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ చైతన్య పాఠశాల సమీపంలోని రాజీవ్ రహదారిపై కల్వర్టును తార్ వాహనం ఢీకొట్టిన ఘటన తిమ్మాపూర్ మండలంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని అంబులెన్స్‌లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంపై పూర్తి వివరాలు ఇంకా వెలువడాల్సి ఉంది.

## కొండగట్టులో ఘనంగా 40వ గిరిప్రదక్షిణ



**కరీంనగర్, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అంజన్న పుణ్యక్షేత్రం కొండగట్టులో 40వ గిరిప్రదక్షిణ అత్యంత వైభవంగా, భక్తిప్రపత్తుల మధ్య ముగిసింది. పూజ్య గురువులు సురేష్ ఆత్మారామ్ మహరాజ్ ఆశీస్సులతో ప్రతి పౌర్ణమికి జరిగే ఈ కార్యక్రమం ఈసారి 40వ మైలురాయిని చేరుకోవడంతో రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 25 వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఉదయం 6:30 గంటలకు గురువు గారు కొబ్బరికాయ కొట్టి గిరిప్రదక్షిణను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా భక్తులందరూ రామనామ సంకీర్తనలతో కొండ చుట్టూ ప్రదక్షిణ చేయడంతో కొండగట్టు ఆధ్యాత్మిక శోభతో పరవశించింది. భక్తుల సౌకర్యార్థం తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో మార్గమధ్యంలో మరియు ముగింపు వద్ద ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి మజ్జిగ, అరటిపండ్లు, చల్లని మంచినీటిని పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించిన సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి తో పాటు నార్ల శ్రీనివాస్, పైడా శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. భక్తుల ఉత్సాహం, సేవా కార్యక్రమాలతో కొండగట్టు గిరిప్రదక్షిణ ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిలిచింది.

# ఘనంగా మేడే వేడుకలు

### – శ్రమజీవుల ఐక్యత ప్రతిధ్వని



**కరీంనగర్ /పెద్దపల్లి/హుస్నాబాద్, పాలకుర్తి, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. తిమ్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులు, నీటి సరఫరా సిబ్బంది, ఉపాధి హామీ కూలీలను సన్మానించారు. కొత్తపల్లి గ్రామంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో కార్మికుల పోరాట స్ఫూర్తిని గుర్తుచేసి ఐక్యత అవసరమని పేర్కొన్నారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి. వేణు మేడే వేడుకలను ప్రారంభించి కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలని, కనీస వేతనాల చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని సూచించారు. హుస్నాబాద్ దామర గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మేడే జెండాను ఆవిష్కరించి కార్మికులే దేశాభివృద్ధికి వెన్నెముక అని అన్నారు. అదే నియోజకవర్గంలోని ఆర్టీసీ డిపోలో మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మికులతో కలిసి మేడే వేడుకల్లో పాల్గొని, ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పాలకుర్తి మండలం బసంతనగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంటు కంపెనీ ఆవరణలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాటమే మేడే ఆవిర్భావానికి కారణమని గుర్తుచేశారు. గన్నేరువరం గునుకుల కొండాపూర్‌లో హమాలీ, మేస్త్రీ, ఉపాధి హామీ కూలీలను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ అజయ్ వర్మ కార్మికుల చెమట చుక్కలే అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. హుస్నాబాద్ చిగురుమామిడి మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరణ చేసి కార్మిక అమరవీరులకు నివాళులర్పించారు. బూడిద సదాశివ మాట్లాడుతూ చికాగో పోరాటమే ప్రపంచ కార్మిక వర్గానికి మార్గదర్శకమని, నేటి లేబర్ కోడ్లు కార్మిక హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. కరీంనగర్ పట్టణంలో పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాలు ఎగురవేశారు. సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి మాట్లాడుతూ లేబర్ కోడ్ల రద్దు కోసం ఐక్య పోరాటం అవసరమని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలు కార్మికుల ఐక్యత, శ్రమ గౌరవాన్ని ప్రతిబింబిస్తూ ఘనంగా జరిగాయి.

## శాలిగౌరారం లో ఘనంగా మేడే వేడుకలు



**శాలిగౌరారం, మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాలిగౌరారం మండల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే)ను వివిధ పార్టీ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సీపీఎం మండల కార్యదర్శి చెలకాని మల్లయ్య ఎర్రజెండాను ఆవిష్కరించి మేడే ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన,సమాన వేతనాలు,సంక్షేమం కోసం మేడే స్ఫూర్తితో నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల శ్రమతోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తేలుకుంట్ల జగన్, మక్కా బుచ్చి రాములు, సిరిపంగి అంజయ్య,సిరిపంగి రాములు, బల్లెం వెంకటయ్య,కార్మికుల వెంకన్న,గుండ్ల పల్లి వెంకన్న,బట్ట అవనీజ,బల్లెం సత్యమ్మ, చెలకాని కుమార్,అన్నె బోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో చక్రస్నానం..



**మందమర్రి మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా చక్రస్నానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి రథోత్సవం భాగంగా ఉత్సవమూర్తుల విగ్రహాలను ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కోలాటం ఆడుతూ ఊరేగింపుగ మార్కెట్ ఏరియా విధుల గుండా సాగింది. డీజే పాటలతో మహిళల కోలాటం ఆటలతో ఊరేగింపు ఘనంగా సాగింది అనంతరం శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తులను ఆలయంలో ఉన్న కొలనులో ఉత్సవ విగ్రహాలకు చక్రస్నానం ఆలయ పూజారులు అనంత చారి, నరసింహ చారి లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## శవమే లేచి వచ్చింది...

శవమే లేచి వచ్చింది
తనకు వచ్చే సొమ్ము కోసం
నమ్మకంతో తిరిగి తిరిగి
తమ్ముడి వశం కాలేదని....
తన సొమ్ము
పరుల వశం కాకూడదని
అనుజుడి పరవశం కోసం
అస్తిపంజరమై వచ్చి
అస్తిత్వాన్ని నిరూపించింది
మానవతా దృక్పథం
మంటగలిస్తే
చితిమంటల నుండైనా
లేచి వస్తానని
న్యాయాన్ని బొంద పెడితే
బొందల గడ్డ నుండైనా
సరైన అడ్డాకు వచ్చి
అడ్డంకుల్ని తొలగిస్తానని
పిశాచాలు పీక్కుతిన్నా
దయ్యాలు వేదాలు వల్లించినా
అధికారుల కళ్ళు
బైర్లు కమ్మేలా
అనామికను కాదు
నామికనే అని
నిరూపించింది
చలనం లేకున్నా
సంచలనం సృష్టించింది
కదలకున్నా మెదలకున్నా
ఎందరి మెదళ్ళలోనో
కదలికను తెచ్చింది
నిర్జీవి అయినా
సజీవ సాక్ష్యం చెప్పి
ఆత్మసాక్షిని
అంతర్మధనం చెందేలా చేసింది
( ఈమధ్య ఒడిశా రాష్ట్రంలోని కేంఝర్ జిల్లా దియానలి గ్రామంలో గ్రామీణ బ్యాంకులో జరిగిన సంఘటన ఆధారంగా )

Ch. శ్రీనివాస్
ఉపాధ్యాయుడు
ZPHS కనుకుల
స్వగ్రామం...... ఎలిగేడు



# యూనివర్సిటీలో ఉడుత బీభత్సం..

## 6 వారాల్లో 20 మందిని కరిచింది



**జైపూర్ మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఉన్న మోహన్‌లాల్ సుఖదియా యూనివర్సిటీలో విచిత్ర పరిస్థితి ఎదురైంది. ఆ వర్సిటీలో ఓ ఉడుత చాలా క్రూరంగా ప్రవర్తిస్తోంది. గడిచిన ఆరు వారాల్లో ఆ ఉడుత సుమారు 20 మందిని కరిచినట్లు తెలిసింది. ఆర్ట్స్ కాలేజీలోని సైకాలజీ డిపార్ట్‌మెంట్ వద్ద ఆ ఉడుత విద్యార్థులు, సిబ్బందిని టార్గెట్ చేస్తున్నది. ఇటీవల ఆ వర్సిటీ డీన్‌పైన కూడా దాడి చేసింది. ఉగ్రంగా మారిన ఆ ఉడతను చూసి ఇప్పుడు విద్యార్థులు, స్టాఫ్ భయపడుతున్నారు. సైకాలజీ డిపార్ట్‌మెంట్ వైపు వెళ్లాలంటే వణుకుతున్నారు. డిపార్ట్‌మెంట్ సమీపంలో గూడు ఏర్పాటు చేసుకున్న ఉడుత.. అటు వైపు నుంచి ఎవరు వచ్చినా వారిపై దాడి చేస్తున్నది.దీంతో ప్రస్తుతం వర్సిటీ సిబ్బంధి హై అలర్ట్‌లో ఉంటున్నారు. ఆ ఉడుతను పట్టుకునేందుకు రెండుసార్లు కేజ్‌లను పెట్టారు. కానీ తెలివైన ఆ జంతువు వాటి నుంచి తప్పించుకున్నది. ఉడుత కరిస్తే రేబిస్ రాదు, కానీ టెటానస్ ఇంజెక్షన్ ఇప్పించుకోవాలని డాక్టర్ శైలేంద్ర కుమార్ తెలిపారు.పాక్షికంగా కంటి చూపు మందగించినా లేక ఎక్కువ రంగుల వల్ల చికాగుకు లోనైనా జంతువుల ప్రవర్తన దూకుడుగా మారుతుందని ఆ డాక్టర్ చెప్పారు.

# ఒకవైపు వానలు.. మరోవైపు వేడి.. మిశ్రమ ఉష్ణోగ్రతలు :



**న్యూఢిల్లీ మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మే నెలలో ఎండలు- వానలు.. ఇలా మిశ్రమ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఎల్‌నినో బలపడుతుండడం వల్లే వాతావరణంలో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయని ఐఎండి తెలిపింది. ఇక మే నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి శుక్రవారం తెలిపింది. దేశవ్యాప్తంగా వర్షపాతం దీర్ఘకాల సగటు 110 శాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఇది సగటు వర్షపాతం కంటే ఎక్కువ అని ఐఎండి తెలిపింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. అయితే, దక్షిణ భారతదేశం, ఈశాన్య- వాయువ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. చాలా ప్రాంతాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# నేను అందుకే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించను

**న్యూఢిల్లీ మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించకపోవడానికి కారణాన్ని వెల్లడించారు. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరిస్తే తాను లావుగా కనిపిస్తానని, అందుకే బహిరంగ కార్యక్రమాల్లో దానిని ధరించనని ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాగా ట్రంప్‌పై పలుమార్లు హత్యాప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించకపోవడంపై చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఓవల్ కార్యాలయంలో జరిగిన ఓ సమావేశంలో ఒక మీడియా ప్రతినిధి ట్రంప్‌ను ప్రశ్నించారు.తాను బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరిస్తే 20 పౌండ్ల బరువు పెరిగినట్లుగా కనిపిస్తానని, ఇది తనకు ఇష్టం ఉండదని ట్రంప్ అన్నారు. దాంతో అక్కడున్న



వారంతా నవ్వులు చిందించారు. హత్యాయత్నం నేపథ్యంలో బుల్లెట్ ప్రూఫ్ ధరించడం లాంటి జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమే అన్నారు. ఈ విషయం తనను చాలామంది అడిగారని, ఈ విషయం ఆలోచించవలసిందే వ్యాఖ్యానించారు. కానీ తనకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించడం ఇష్టం ఉండదని చెప్పారు. అలా చేస్తే మనం ఒక చెడుశక్తికి లొంగిపోయినట్లు అవుతుందని అన్నారు. ఇదిలావుంటే.. మీపై మరోసారి దాడి జరుగుతుందేమోనన్న ఆందోళన మీకు ఉందా..? అని మరో మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. అలాంటి వాటి గురించి తాను ఆలోచించనని చెప్పారు. అలాంటి వాటి గురించి ఆలోచించుకుంటూ ఉంటే తాను తన పనిని సక్రమంగా చేసుకోలేనని అన్నారు.

# మొజ్తాబా ఖమేనీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు

**టెహ్రాన్ మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమెరికా దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ హతమయ్యారా? అసలు ఆయన బతికి ఉంటే.. బయట కనిపించడంలేదెందుకు? అని అమెరికా మీడియా పుకార్లను తెగ ప్రచారం చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అమెరికా పుకార్లను ఇరాన్ సర్వోన్నత నాయకుడి కార్యాలయంలో అంతర్జాతీయ వ్యవహారాల ఉప మంత్రి, నిపుణుల సభ సభ్యుడు అయిన అయతొల్లా మొహ్సెన్ ఖోమీ తోసిపుచ్చారు. మొజ్తాబా ఖమేనీకి గాయాలైనప్పటికీ ఆరోగ్యంగా ఉన్నారని చెప్పినట్లు ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదించింది. కాగా, సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ గురించి.. 'అతను ఎందుకు హాజరు కావడం లేదు? అతను ఆడియో లేదా వీడియో సందేశం ఎందుకు పంపడం లేదు? అతన్ని సందర్శించిన వారు ముందుకు వచ్చి ఎందుకు మాట్లాడటం లేదు?'లాంటి



ప్రశ్నలు వేసి తమ నుంచి విషయాల్ని రాబట్టడానికి శత్రువు వేసే ఒక ఎత్తుగడ అని అన్నారు. అమెరికా దాడిలో ఖమేనీకి గాయాయ్యాయి. ఇప్పుడు ఇరాన్ అధికారులు సర్వోన్నత నాయకుడి ప్రాణాలను కాపాడటంపై దృష్టి సారించారు. "ప్రస్తుతం భూమిపై దైవసాక్షిగా ఉన్న గౌరవనీయులైన నాయకుడి ప్రాణాలను కాపాడటమే మాకు అత్యంత ముఖ్యమైన విషయం. ఆయనకు గాయాలైనప్పటికీ, సర్వశక్తిమంతుడైన దేవుడు ఆయనను షియాలకు ఒక నిధిగా కాపాడాడని నేను మీకు హామీ ఇస్తున్నాను ఖోమీ అన్నారు. బాంబు దాడి జరిగిన భవనంలోనే మొజ్తాబా ఖమేనీ ఉన్నారు. అయితే చివరికి ఆయన ప్రాణాలతో బయటపడ్డారని ఖోమి ధృవీకరించారు. పేలుడు జరగడానికి కేవలం కొన్ని నిమిషాల ముందు, దైవ సంకల్పం వల్ల అతను ఆవరణలోకి వెళ్ళాడు. దేవుడు అతన్ని కాపాడాలని కోరుకున్నాడు అని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఖమేనీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. ఆయన వ్యవహారాలను చురుకుగా నిర్వహిస్తున్నారు. ఆయన తన ప్రత్యక్ష పర్యవేక్షణతో చర్చలు, క్షేత్రస్థాయి కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను పర్యవేక్షిస్తున్నారు అని ఖోమీ అన్నారు.

# బెంగాల్, పుదుచ్చేరిల్లో అత్యధికంగా ఓట్లు వేసిన ట్రాన్స్‌జెండర్లు


**న్యూఢిల్లీ మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తాజాగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ట్రాన్స్‌జెండర్లు భారీ సంఖ్యలో ఓట్లు వేశారు. ఎన్నికల సంఘం ఇవాళ ఆ నివేదికను విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్‌లో ట్రాన్స్‌జెండర్లు అధిక సంఖ్యలో ఓటు వేశారు. బెంగాల్‌లో సుమారు 91.28 శాతం ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేసినట్లు ఈసీ చెప్పింది. ఆ రాష్ట్రంలో రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో 1257 మంది ట్రాన్స్‌జెండర్లు ఓటేశారు. తొలి దశలో 464, రెండో దశలో 792 మంది ట్రాన్స్‌జెండర్లు ఓటేశారు. తొలి దశలో ఓటింగ్ 56.79 శాతం, రెండో దశలో 91.28 శాతం మంది ట్రాన్స్‌జెండర్లు ఓటేశారు.అయితే



పుదుచ్చేరిలో అత్యధిక సంఖ్యలో ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పుదుచ్చేరిలో 91.81 శాతం మంది ట్రాన్స్‌జెండర్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వాడుకున్నారు. పుదుచ్చేరిలో మొత్తం 139 మంది ఉండగా, దాంట్లో 91.81 శాతం మంది ట్రాన్స్‌జెండర్లు ఓటు వేశారు. తమిళనాడులో 7728 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. దాంట్లో ఏప్రిల్ 23వ తేదిన జరిగిన ఎన్నికల్లో 60.49 శాతం మంది ఓటేశారు. ఇక అస్సాంలో 343 మంది ఓటర్లు ఉండగా, దాంట్లో 36.84 శాతం మంది ఓటేశారు. కేరళలో 277 మంది ట్రాన్స్‌జెండర్లు ఉండగా, 57.04 మంది ఓటేశారు.

# 2025లో ఎలాన్ మస్క్ వేతనం రూ.15 లక్షలు కోట్లు..


**న్యూఢిల్లీ మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



టెస్లా ఇంక్ అధినేత ఎలాన్ మస్క్ 2025 ఆర్థిక సంవత్సరానికిగాను 158 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీని పొందారు. ఈ మేరకు రెగ్యులేటరీ ఫైలింగ్ లో ఆయన ప్యాకేజీని కంపెనీ పేర్కొన్నది. భారత కరెన్సీ లో ఇది దాదాపు రూ.15 లక్షల కోట్లుగా ఉన్నది. ఎలాన్ మస్క్ నెలవారీ వేతనంగా ఎలాంటి మొత్తాన్ని పొందడం లేదు. స్టాక్ అవార్డులు, ఇతరత్రా రూపంలో పారితోషిక ప్యాకేజీని అందుకుంటారు. ఈ క్రమంలో 2025 సంవత్సరానికిగాను ఆయన ప్యాకేజీని టెస్లా ప్రకటించింది.అయితే ప్రకటించిన మొత్తంతో పోలిస్తే ఆయన పొందే విలువకు చాలా వ్యత్యాసం ఉంటుందని కూడా టెస్లా తన ఫైలింగ్‌లో తెలిపింది. కంపెనీ పనితీరు ఆధారిత పారితోషికం విలువ 132 బిలియన్ డాలర్లుగా ఉన్నది. పనితీరు విషయంలో కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరితేనే ఈ మొత్తం మస్క్‌కు అందుతుంది. అలాగే ప్యాకేజీలో మిగతా 26 బిలియన్ డాలర్లు కూడా టెస్లా బోర్డు ఆమోదిస్తేనే అందుతుంది.

# కర్ణాటక సీఎం పదవిపై కన్ఫ్యూజన్‌కు త్వరలో తెర


**న్యూఢిల్లీ మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కర్ణాటక లో నాయకత్వ మార్పుపై ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున ఖర్గే మరోసారి స్పందించారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉండబోదని తెలిపారు. నాయకత్వ సమస్యపై నెలకొన్న గందరగోళాన్ని పార్టీ అధిష్ఠానం కూడా త్వరలోనే నివృత్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సిద్ధరామయ్య సీఎంగా కొనసాగుతారని, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉండవచ్చని చెప్పారు.కర్ణాటక కాంగ్రెస్ నాయకులు తనను, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి వారి అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. లోక్‌సభలో ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు సరైన సమయంలో ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ఇదిలావుంటే మల్లికార్జున ఖర్గే ముఖ్యమంత్రి పదవి చేపడితే స్వాగతిస్తామని కర్ణాటక హోంమంత్రి జీ పరమేశ్వర అన్నారు. ఈ ప్రకటనపై కూడా ఖర్గే స్పందించారు. ముఖ్యమంత్రి కుర్చీ ఖాళీగా లేదని, కాబట్టి అలాంటి చర్చకు తావులేదని స్పష్టంచేశారు.

# ముంబైలో భారీగా కొకైన్ పట్టివేత..

**న్యూఢిల్లీ మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



ముంబైలో లో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఛేదించింది. ఆ ముఠా నుంచి రూ.1,745 కోట్ల విలువైన కొకైన్‌ను ఎన్‌సీబీ స్వాధీనం చేసుకుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడే ముఠాలను అణచివేయాలని నిర్ణయించుకున్నట్లు అమిత్‌షా తెలిపారు. ఇందులోభాగంగా.. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాపై ఉక్కుపాదం మోపిందన్నారు.ముంబైలో రూ.1,745 కోట్ల విలువైన 349 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఒక చిన్న సరకును గుర్తించి.. దాని నుంచి ఒక భారీ నెట్‌వర్క్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ విజయానికిగాను ఎన్‌సీబీ బృందాన్ని ఆయన అభినందించారు. కాగా అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం అనుచరుడు సలీమ్ డోలాను ఇటీవల తుర్కియే నుంచి భారత్‌కు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం గమనార్హం.

# భారత్‌లో పురుషుల్లో పెరుగుతున్న నోటి క్యాన్సర్

## ఐసీఎంఆర్ తాజా అధ్యయనం

**న్యూఢిల్లీ మే 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



భారత్‌లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తున్నది. ముఖ్యంగా పురుషుల్లో నోటి క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని 'ఐసీఎంఆర్' (భారత వైద్య పరిశోధన మండలి) తాజాగా జరిపిన ప్రపంచ విశ్లేషణలో వెల్లడైంది. భారత్ సహా జీ 20లోని 11 దేశాలకు చెందిన గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ 2022 డాటాను ఐసీఎంఆర్ పరిశోధకులు విశ్లేషించగా, భారత్‌లో క్యాన్సర్ కేసుల భారం క్రమంగా పెరుగుతున్నది. భారత్‌లో పెరిగినట్టుగానే జీ 20 దేశాల్లోనూ పురుషుల్లో నోటి క్యాన్సర్ కేసుల పెరుగుదల నమోదైందిభారత్‌లో నోటి క్యాన్సర్ కేసులు పురుషుల్లో ఏటా 1.20 శాతం చొప్పున పెరుగుతున్నాయి. జీ-20 దేశాలైన చైనా (1.10శాతం), కెనడా (0.94శాతం), అమెరికా (0.57శాతం)తో పోలిస్తే భారత్‌లోనే ఈ పెరుగుదల ఎక్కువగా ఉంది. దీనిపై ఐసీఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ మాథూర్ మాట్లాడుతూ, 'గుట్కా, పాన్, ఖైనీ వంటి నమిలే పొగాకు ఉత్పత్తుల వాడకం ప్రధాన కారణం. మద్యపానం, వక్క నమలడం.. వంటి వ్యసనాలూ క్యాన్సర్ బారిన పడేస్తున్నాయి. చిన్నవయసులో ఈ అలవాట్లు ప్రారంభమై, సామాజికంగా పాతుకుపోవటం ప్రధాన సమస్యగా మారింది' అని అన్నారు.